నుండి ముక్తి చేసి మనస్సుని సంతోషంగా చేసేవారికి, సదా సర్వ శక్తులని ప్రత్యక్షంగా ఉపయోగించే వారికి, శ్రేష్ట స్వ అభ్యాసిలకు, స్వరాజ్యాధికారి శ్రేష్ట ఆత్మలకు, మహావీరులకు, క్రొత్త క్రొత్త పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రభువు యొక్క పరివారం సర్వ శ్రేష్ట పరివారం ...... 14-12-83

ప్రభువు యొక్క రత్నాలతో భోళానాధుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన శ్రేష్ట బ్రాహ్మణ పరివారాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణ పరివారం ఉన్నతోన్నత పరివారం. అది అందరికీ బాగా తెలుసు కదా. బాప్‌దాదా అన్నింటికంటే ముందు పరివారం యొక్క ప్రేమ సంబంధంలోకి తీసుకువచ్చారు. కేవలం శ్రేష్ట ఆత్మలు అనే జ్ఞానం ఇవ్వలేదు. కానీ శ్రేష్ట ఆత్మలు నా సంతానం అన్నారు. అంటే తండ్రి మరియు పిల్లల యొక్క సంబంధంలోకి తీసుకువచ్చారు. ఈ సంబంధంలోకి రావటం ద్వారా పరస్పరంలో కూడా సోదరీసోదరుల సంబంధం జోడించారు. అంటే ఏమి అయ్యింది? ప్రభువు యొక్క పరివారం. ఎప్పుడైనా స్వప్నంలో అయినా ఇటువంటి భాగ్యం గురించి ఆలోచించారా? సాకారరూపంతో స్వయం ప్రభుపరివారంలో వారసులుగా అయ్యి వారసత్వానికి అధికారిగా అవుతామని. వారసులుగా అవ్వటం అన్నింటికంటే శ్రేష్ఠాతి శ్రేష్టమైన భాగ్యం. ఎప్పుడైనా ఆలోచించారా స్వయం భగవంతుడు పిల్లల కోసం మన సమానంగా సాకార రూపధారిగా అయ్యి తండ్రి మరియు పిల్లల యొక్క సర్వసంబంధాల యొక్క అనుభవం చేయిస్తారు. సాకార రూపంలో ప్రభు పాలన తీసుకుంటాం అని ఎప్పుడూ సంకల్పంలో కూడా లేదు కదా. కానీ ఇప్పుడు అనుభవం చేసుకుంటున్నారు. ఎప్పుడైతే ప్రభుపరివారంలోని వారిగా అవుతారో అప్పుడు ఈ అన్ని అనుభవాలు చేసుకునే భాగ్యం లభిస్తుంది. అయితే ఎంత పవిత్రమైన పాలనలో పాలింపబడుతున్నారు. ఎటువంటి అలౌకిక ప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతున్నారు. ఇవన్నీ అనుభవం చేసుకుంటున్నారు కదా. పరివారం మారిపోయింది, యుగం మారిపోయింది. ధర్మం, కర్మ అన్నీ మారిపోయినవి. యుగపరివర్తన అవ్వటంతో దు:ఖ ప్రపంచం నుండి సుఖ ప్రపంచంలోనికి వచ్చేశారు. సాధారణ ఆత్మ నుండి పురుషోత్తములుగా అయిపోయారు. 63 జన్మలు చెత్తలో ఉన్నారు. ఇప్పుడు చెత్తలో కమలపుష్ప సమానంగా ఉన్నారు. ప్రభువు యొక్క పరివారంలోకి రావటం అంటే జన్మజన్మాంతరాలకి అదృష్టరేఖను శ్రేష్టంగా చేసుకోవటం ప్రభుపరివారం అంటే యుద్ధానికి అతీతమైనవారు (వార్ సే పరే) ఎప్పుడూ ప్రభు పిల్లలకి యుద్ధం జరుగదు. ప్రభు పరివారంగా అయ్యారు అంటే సదాకాలికంగా సర్వప్రాప్తుల భండారాతో నిండుగా అయ్యారు ఇటువంటి మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా ప్రకృతి కూడా ప్రభు పిల్లలు అయిన మీకు దాసీయై సేవ చేస్తుంది. ప్రకృతి ప్రభు పరివారం అయిన మిమ్మల్ని శ్రేష్టంగా భావించి మీకు జన్మజన్మాంతరాలు వీసనకర్రతో వీసురుతూ ఉంటుంది. శ్రేష్ట ఆత్మలకి స్వాగతంగా, గౌరవంగా వీసురుతూ ఉంటుంది. ప్రకృతి సదాకాలికంగా గౌరవం ఇస్తూ ఉంటుంది. ప్రభు పరివారం అంటే ఇప్పటికి కూడా సర్వాత్మలకి స్నేహం ఉంటుంది. ఆ స్నేహం ఆధారంగానే ఇప్పటివరకూ మహిమ మరియు పూజ


Created by Universal Document Converter

చేస్తూ ఉన్నారు. ప్రభు పరివారం యొక్క చరిత్రకి ఇప్పటికీ ఎంత పెద్ద స్మృతిచిహ్నాలుగా శాస్త్రాలు, భాగవతం ఎంత ప్రేమగా వింటారు మరియు వినిపిస్తారు. ప్రభుపరివారం యొక్క శిక్షకులకి ఈశ్వరీయ విద్యార్థి జీవితానికి, చదువుకి స్మృతిచిహ్నంగా గీతాశాస్త్రాన్ని ఎంత పవిత్రంగా విధిపూర్వకంగా వింటారు మరియు వినిపిస్తారు. ప్రభు పరివారానికి స్మృతిచిహ్నంగా ఆకాశంలో కూడా సూర్యుడు చంద్రుడు మరియు అదృష్టసితార రూపంలో భావిస్తారు. మరియు పూజిస్తారు. ప్రభుపరివారం బాబా యొక్క హృదయసింహాసనాధికారులుగా అవుతారు. ఇటువంటి సింహాసనం ప్రభు పరివారానికి తప్ప ఇక ఎవరికి లభించదు. ఇదే ప్రభు పరివారం యొక్క విశేషత. ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ అందరూ హృదయ సింహాసనాధికారులే ఇక ఏ రాజ్య పరివారంలో కూడా పిల్లలందరూ సింహాసనాధికారులుగా కాలేరు. కానీ ప్రభువు యొక్క పిల్లలు అందరూ అధికారులే. ఇంత శ్రేష్టమైన మరియు పెద్ద సింహాసనం మొత్తం కల్పంలో ఎప్పుడయినా చూసారా! దీనిలోనే అంతా నిండి ఉంటాయి. ప్రభువు పరివారం అందరూ స్వరాజ్యాధికారి పరివారం అందరినీ రాజులుగా తయారుచేస్తుంది. జన్మతోనే స్వరాజ్యం యొక్క తిలకం బాప్‌దాదా పిల్లలందరికీ ఇస్తారు. ప్రజా తిలకం ఇవ్వరు. స్వరాజ్యతిలకం ఇస్తారు. మహిమ కూడా రాజ్యతిలకానికే ఉంటుంది కదా! రాజ్య తిలకం ధరించిన రోజుని విశేషంగా జరుపుకుంటారు. మీరందరూ రాజ్యాతిలకం యొక్క రోజు జరుపుకున్నారా! లేక ఇప్పుడు జరుపుకోవాలా! జరుపుకున్నారు కదా! సంతోషానికి గుర్తుగా భాగ్యానికి గుర్తుగా, దు:ఖం దూరం అయినదానికి గుర్తుగా, తిలకం ధరిస్తారు. ఎప్పుడైనా ఎవరైనా ఏ కార్యం కోసం అయినా వెళితే అది సఫలమవ్వాలని కుటుంబం వారు తిలకం పెట్టి పంపిస్తారు. తిలకధారిగా సింహాసనాధికారిగా విశ్వకళ్యాణం యొక్క కిరీటధారులుగా అయ్యారు కదా. భవిష్య సింహాసనం మరియు తిలకం ఈ జన్మ యొక్క ప్రాప్తి ద్వారానే ప్రాలబ్ధం ఉంటుంది. విశేషప్రాప్తి యొక్క సమయం ఇదే, ప్రాప్తుల ఖజానా లభించే సమయం ఇదే. ఇప్పుడు లేకపోతే భవిష్య ప్రాలబ్ధం కూడా లేదు. ఈ జీవితానికే మహిమ ఉంది - దాత యొక్క పిల్లలకి వరదాత యొక్క పిల్లలకి అప్రాప్తి వస్తువు ఏదీ లేదని భవిష్యత్తులో అయితే ఒక అప్రాప్తి ఉంటుంది - బాబాతో కలయిక ఉండదు కదా! సర్వప్రాప్తుల యొక్క జీవితమే ఈశ్వరీయ పరివారం ఇటువంటి పరివారంలోకి చేరుకున్నారు కదా! అంత ఉన్నత పరివారంలోని వాళ్ళమని భావిస్తున్నా దానిని మహిమ చేస్తే అనేక రాత్రులు పగలు గడచిపోతాయి. భక్తులు కీర్తనలు పాడుతూ పాడుతూ ఎన్ని పగలు మరియు రాత్రులు గడచిపోతాయి. ఇప్పటికీ కూడా పాడుతున్నారు కదా. ఇటువంటి నషా మరియు సంతోషం సదా ఉంటుందా. “నేను ఎవరు” అనే మొదటి పాఠం సదా స్మృతిలో ఉంటుంది కదా సదా విస్మృతి - స్మృతి యొక్క చక్రంలోకి రావటంలేదు. చక్రం నుండి విడిపోయారు స్వదర్శన చక్రధారి అవ్వటం అంటే అనేక హద్దు యొక్క చక్రాల నుండి విడిపోవటం. అలా అయ్యారు కదా! అందరూ స్వదర్శనచక్రధారులే కదా! మాస్టర్ కదా! మాస్టర్‌కి అన్నీ తెలుసు. రోజు అమృతవేళ నేను ఎవరు అనేది స్మృతిలో ఉంచుకుంటే సదా సమర్థంగా ఉంటారు. బాప్‌దాదా బేహద్ పరివారాన్ని చూస్తున్నారు. బేహద్ తండ్రి బేహద్ పరివారానికి బేహద్ ప్రియస్మృతులు ఇస్తున్నారు. సదా శ్రేష్టపరివారం యొక్క నషాలో ఉండేవారికి, ప్రభువు పరివారం యొక్క మహత్వాన్ని తెలుసుకుని మహాన్‌గా అయ్యేవారికి సర్వ ప్రాప్తుల యొక్క భండారా శ్రేష్టరాజ్య భాగ్యం పొందేవారికి ప్రభువు రత్నాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter